Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

9440662699

# రాజధాని వార్తలు
# RAJADHANI VARTALU


ఏపీ రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అది సరైన పద్ధతి కానే కాదు

- పి. హుస్సేన్ ఖాన్, యమ్.యస్.సి, ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu.com
9440662699

అమరావతి, సంపుట(Vol) : 6 సంచిక (Issue): 04, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) గురువారం, 27-06-2024

9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015



Place your advertisements on website
https://rajadhanivartalu.com
call us at whatsapp
9440662699

రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

ఏపీ రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అది సరైన పద్ధతి కానే కాదు
- పి. హుస్సేన్ ఖాన్, యమ్.యస్.సి, ఎడిటర్, రాజధాని వార్తలు
rajadhanivartalu.com
9440662699

అమరావతి, సంపుట(Vol) : 6 సంచిక (Issue): 04, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) గురువారం, 27-06-2024
9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

# కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న ఆశలు నెరవేరుస్తాం

- సంక్షేమానికి పెద్దపీట వేసి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం
- కొత్త ప్రభుత్వం ముందు అనేక సవాళ్లు ఉన్నాయి....అయినా రాష్ట్రాన్ని నిలబెడతాం.
- ఐదేళ్ల వైసీపీ పాలన ఓ పీడకల ఎక్కడ చూసినా అవినీతే
- వైసీపీ పాలనలో దెబ్బతిన్న రంగాలపై త్వరలో శ్వేతపత్రం విడుదల చేస్తాం
- రైతుల పాసుపుస్తకాలపై జగన్ ఫోటో తొలగించి..రాజముద్ర వేసి ఇస్తాం
- 9 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైతే...8 సార్లు కుప్పం నుంచే గెలిచాను
- కుప్పం ప్రజలతో నాది విడదీయలేని బంధం...మరు జన్మఉంటే మళ్లీ కుప్పం ముద్దుబిడ్డగానే పుడతా
- వెనకబాటుతనం ఉండే కుప్పాన్ని అభివృద్ధి చేయాలని నాడు ఈ నియోజకవర్గానికి వచ్చాను
- ప్రత్యేక ప్రణాళికతో కుప్పాన్ని దేశంలో మోడల్ నియోజకవర్గం చేస్తా
- కుప్పం బహిరంగ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- అసంపూర్తిగా ఉన్న హంద్రీనీవా సుజల స్రవంతి కుప్పం బ్రాంచ్ కెనాల్ ను పరిశీలించిన సీఎం
- రాజధానికి రూ.4.5 కోట్ల విరాళం అందించిన డ్వాక్రా సంఘాలకు సీఎం అభినందన




**రాజధాని వార్తలు,** కుప్పం: రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో సంక్షేమానికి పెద్దపీట వేసి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నాటి వైసీపీ ప్రభుత్వం రూ.10 ఇచ్చి ప్రజల నుండి రూ.100 దోచిందని...తమ ప్రభుత్వం రూ.15 ఇచ్చి...రూ.100 సంపాదించే మార్గం చూపుతుందని అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా, పేదరికం లేని సమాజం సాధించేలా పాలన అందిదస్తామని ముఖ్యమంత్రి అన్నారు. తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా సీఎం మొదటి రోజు శాంతిపురం మండలం, చిన్నారిదొడ్డి వద్ద హంద్రీనీవా సుజల స్రవంతి కుప్పం బ్రాంచ్ కెనాల్ ను పరిశీలించారు. అనంతరం కుప్పంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...."నేను 9వ సార్లు ఎమ్మెల్యే అయితే...రూ.8 సార్లు కుప్పం నుండే విజయం సాధించాను. అన్ని ఎన్నికల్లో తిరుగులేని మెజారిటీతో కుప్పం ప్రజలు నన్ను గెలపించారు. నామినేషన్ కు నేను రాకపోయినా మీరే నా తరపున వేశారు. మళ్లీ జన్మంటూ ఉంటే కుప్పం ముద్దు బిడ్డగానే పుడతాను. 164 మంది ఎమ్మెల్యేలతో కూటమి గెలిచింది వైసీపీని చిత్తుగా ఓడించారు. ప్రజాస్వామ్యంలో విర్రవీగితే వైసీపీకి పట్టిన గతే ఎవరైనా పడుతుంది. చిత్తూరు పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ స్థానాలకు 7 స్థానాలను ప్రజలు గెలిపించారు. 20 పార్లమెంట్లలో 7కు 7 స్థానాలు

2 లో

## దేశం మెచ్చేలా ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ వ్యవస్థకు సొబగులు

- విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేలా పని చేస్తా
- గత ప్రభుత్వంలో నాశనం అయిన వ్యవస్థలను గాడిలో పెట్టేలా కలిసికట్టుగా పని చేద్దాం
- ఉద్యోగులను చిన్నచూపు చూడను.. వారి నా కుటుంబ సభ్యులుగా పరిగణిస్తాను
- సమస్యలను వినేందుకు, వాటిని సాధ్యమైనంత వేగంగా పరిష్కరించేందుకు కృషి
- సమస్యలను చెప్పడమే కాదు... ఆమోదయోగ్యమైన పరిష్కార మార్గం సూచించండి
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులతో సమావేశం అయిన ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు
- ఉద్యోగుల సమస్యలు ఆసాంతం వింటూ... వాటిని నోట్ చేసుకున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు

**రాజధాని వార్తలు, అమరావతి:** 'భారత దేశం మెచ్చేలా, జాతి మొత్తం ఆంధ్ర ప్రదేశ్ వైపు తిరిగి చూసేంత అద్భుతంగా రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేద్దాం... దీనికి నేను కంకణబద్ధుడినై పని చేస్తాను. నా ఒక్కడి వల్లనే ఈ మహా క్రతువు పూర్తి కాదు. ఉద్యోగుల సహకారం, సూచనలు నాకు చాలా అవసరం. దీనికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషిస్తారని బలంగా విశ్వసిస్తున్నాను' అని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖామాత్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు ఆకాంక్షించారు. గత ప్రభుత్వ పాలనలో వ్యవస్థలు పతనం అయ్యాయి అన్నారు. వాటిని తిరిగి గాడిలోపెట్టడం సాధారణ విషయం కాదు.. అయినా ప్రజలకు ఉపయోగపడేలా వ్యవస్థలకు మళ్లీ జీవంపోసేలా బలమైన సంకల్పంతో పని చేస్తానని ఉద్ఘాటించారు.

మంగళవారం మంగళగిరిలోని శ్రీ పవన్ కళ్యాణ్ గారి నివాసంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు చెందిన ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున కలిసి తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. శాఖల్లోని సమస్యలు, గత ప్రభుత్వంలో రావాల్సిన బకాయిలు, వారి పదోన్నతులు, ఇతర శాఖాపరమైన అంశాలను పూర్తిస్థాయిలో శ్రీ పవన్ కళ్యాణ్ గారికి నివేదించి, వాటి వివరాలను ప్రత్యేకంగా తెలియజేశారు. వీటిని ఆసాంతం విన్న ఉపముఖ్యమంత్రివర్యులు వాటిని ప్రత్యేకంగా నోట్ చేసుకున్నారు.

- వ్యవస్థలను ఎంత తీవ్రంగా దెబ్బ తీశారో శ్వేత పత్రాల ద్వారా వెల్లడిస్తాము

వినతి పత్రాలను స్వీకరించిన అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని ఎంత తీవ్రంగా దెబ్బ తీశారనేది... వ్యవస్థలను ఎంత నాశనం చేశారనే విషయాలను, కీలక శాఖల్లోని వాస్తవాలను ప్రజల ముందుపెట్టేందుకు శాఖల వారీగా శ్వేత పత్రాలు విడుదల చేస్తాము. పంచాయతీరాజ్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేస్తాను. ఎంతో ఇష్టంతోనే ఈ కీలకమైన శాఖలను తీసుకున్నాను. వ్యవస్థ మొత్తం అద్భుతంగా పని చేసేలా ముందుకు తీసుకెళ్తాను. సరైన నాయకత్వం లేకపోతే వ్యవస్థలు ఎలా నాశనం అవుతాయో గత ప్రభుత్వ పాలకులు ప్రజలకు స్పష్టంగా తెలియజేశారు. మళ్లీ వ్యవస్థలను గాడిలోపెట్టేందుకు, అవి పూర్తిగా ప్రజల కోసం పని చేసేలా తయారు చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేద్దాం. ఉద్యోగులకు అన్ని విధాలా అండగా నిలుస్తూ, సాధక బాధకాలను అర్థం చేసుకుంటూ పునరుత్తేజం కలిగించేలా పాలన ఉంటుంది.

- వింటాను... ఆలోచిస్తాను... పరిష్కారం చూపుతాను

ఉద్యోగులు ప్రభుత్వంలో భాగం. వారికి నేను ప్రత్యేకంగా గౌరవం ఇస్తాను. నేను ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకునే. మీ సమస్యలన్నీ నాకు తెలుసు. ఒకటో తేదీన జీతం రాకపోతే ఎంత కష్టమో కూడా అర్థం చేసుకోగలను. నేను ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత రాత్రికి రాత్రి అద్భుతాలు చేసేస్తాను అని చెప్పను. ఉద్యోగుల వేదన వింటాను. వారి సూచనలను స్వీకరిస్తాను. మొదట మీ బాధలు ఆసాంతం వినేందుకు ప్రయత్నిస్తాను. అప్పటికప్పుడు పూర్తి చేసే సమస్యలు ఉంటే యుద్ధ ప్రాతిపదికన స్పందిస్తాను. ఓ సగటు సాధారణ మధ్య తరగతి ప్రభుత్వ ఉద్యోగి కుటుంబం నుంచి వచ్చిన స్థాయిని నేను ఎప్పుడు మరిచిపోను. మీ కష్టాలు అన్ని నాకు తెలుసు. ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొనే కష్టాలను నా కుటుంబంలోని కష్టాలుగానే చూస్తాను.



- గత ప్రభుత్వం మిమ్మల్ని భయపెట్టింది.. మేము మిమ్మల్ని అర్థం చేసుకుంటాం

పెను తుపాను తర్వాత మళ్లీ ఇంటిని చక్కదిద్దుకోవాలి. రాష్ట్రానికి అలాంటి సమయం ఇది. రాష్ట్ర భవిష్యత్తు కోసం కలిసికట్టుగా పాలకులు, ఉద్యోగులు పని చేసి వ్యవస్థలను నిలబెట్టాలి. ప్రజలకు పూర్తిస్థాయిలో వాటి సేవలు అందాలి. దీనికి ఏం చేద్దాం అనేది మీరు చెప్పండి. ఈ క్రతువులో మీ సమస్యలు ఉంటే వాటిని మాకు తెలియజేయండి. వ్యవస్థలతో పాటు ఉద్యోగుల సమస్యలు తీర్చే బాధ్యత తీసుకుంటాను. ఉద్యోగ సంఘాల నాయకులు సమస్యను వివరించడమే కాదు. దానికి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కూడా సూచించండి. దానిపై తగిన సహేతుకమైన నిర్ణయం మేము తీసుకుంటాం. ప్రభుత్వ వెన్నెముక ఉద్యోగులే. వారిని నిర్లక్ష్యం చేసే వ్యక్తిని కాదు. చిన్న చూపు చూసే వ్యక్తిని అంతకంటే కాదు. మీ సమస్య నా సమస్యగా భావిస్తాను. మీ సమస్యలన్నీ వినగలిగే శక్తి పూర్తిస్థాయిలో ఉన్న వాడిని.

- కేంద్ర పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ లను గత ప్రభుత్వం ఇవ్వలేదు

రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయింది. ఇప్పటికీ ఆర్థికంగా వణుకుతూనే ఉంది. ఆర్థికంగా రాష్ట్రం పరిస్థితి గాడిన పడాలి. దీనికి పాలకులు, ప్రభుత్వ ఉద్యోగుల సమన్వయం అవసరం. రాష్ట్రానికి పెట్టుబడులు రావడంతో పాటు బలమైన అభివృద్ధి జరిగితేనే రాష్ట్రం మళ్లీ గాడిన పడుతుంది. గత ప్రభుత్వంలో కేంద్రం నుంచి అందే పథకాలకు కనీసం మ్యాచింగ్ గ్రాంట్లు కూడా ఇవ్వకుండా, వాటి ప్రతిఫలాలు ప్రజలకు దక్కకుండా చేశారు. 15వ ఆర్థిక సంఘంకు సంబంధించి దాదాపు రూ. 1600 కోట్లు రావాల్సి ఉంది. జలజీవన్ మిషన్ వంటి గొప్ప పథకాలకు సరైన మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వకపోవడంతో వాటి ఫలాలు అందలేదు. వాటన్నింటినీ సరిదిద్దాల్సిన అవసరం ఉంది. కేంద్ర పథకాలను పూర్తిస్థాయిలో వాడుకుంటే రాష్ట్రానికి చాలా మేలు జరుగుతుంది. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు, భద్రత దృష్టిలో ఉంచుకొని పనిచేయాలి. ఉద్యోగులకు జీతాలు పెంచడం మాట దేవుడెరుగు. ఒకటో తేదీన జీతాలు వస్తే చాలు అనే స్థితికి గత ప్రభుత్వం తీసుకెళ్లింది. అలాంటి పరిస్థితులు మళ్లీ ఉత్పన్నం కాకుండా కూటమి ప్రభుత్వం పాలనను ముందుకు తీసుకెళ్తుంది. దీనికి ఉద్యోగుల అందరి సహాయసహకారాలు కావాలి. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకొని ఉద్యోగులంతా ఐక్యత పనిచేసి పాలనను సమర్థవంతంగా ముందుకు నడిపిస్తారని ఆకాంక్షిస్తున్నాను" అన్నారు.

ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఉద్యోగ సంఘాల నుంచి అందిన వినతులు

- ఉద్యోగ సంఘాలను సైతం గత ప్రభుత్వం భయపెట్టింది. జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి తెచ్చారు. జీపీఎఫ్ నిధులు మళ్లించేశారు. ఒకటో తేదీనే జీతాలు ఇవ్వాలి. విశ్రాంత ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే అందాలి. జీపీఎఫ్ లోన్లు, సరండర్ లీవ్ ల వేతనాలు, మెడికల్ రీయింబర్స్ మెంట్ అందాలి. 12వ పీఆర్సీ కమిషనర్ తోపాటు తగినంత సిబ్బందిని వెంటనే నియమించాలి. పెండింగ్ లో ఉన్న డీఏ ఎరియర్స్ చెల్లించాలి.
- ఏపీ జేఏసీ అమరావతి
  కొత్త జిల్లాలకు సంబంధించి డీఎల్పీఓ పోస్టులను ప్రతి జిల్లాకు పూర్తి స్థాయిలో ఇవ్వాలని, పంచాయతీ డివిజినల్ అధికారి లేదా దానికి తగిన హోదా కలిగిన అధికారులతో వాటిని భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిక్ అండ్ డివిజినల్ పంచాయత్ ఆఫీసర్స్ అసోసియేషన్ అమరావతి సభ్యులు కోరారు.
- ఎంపీడీవో పదోన్నతుల్లో సూపరిండెంట్ లకు తగిన విధంగా న్యాయం చేయాలని 34 శాతం కోటాను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టిరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని కోరారు.
- గతంలో మేజర్ గ్రామపంచాయతీల అధికారులను కార్యనిర్వాహణ అధికారిగా (ఈవో)గా పిలిచేవారు. 2002 తర్వాత ఆ హోదాను తొలగించి పంచాయతీ సెక్రటరీగా చేశారు. ఒక పంచాయతీ సెక్రటరీ గ్రేడ్ 6 నుంచి గ్రేడ్ 1 వరకు రావడానికి 15 నుంచి 20 ఏళ్లు పడుతుంది. అదే పేరుతో పని చేయడం వల్ల ఉద్యోగుల్లో నిరాశ వ్యక్తమవుతోందని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.
- గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న ఈ పంచాయతీ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ ఈ పంచాయతీ డేటా ఎంట్రీ ఆపరేటర్ అసోసియేషన్ కోరింది.
- 2018-19 సంవత్సరాల్లో భారీగా గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో ఎన్ఆర్ఈజీఎస్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్ల నిర్మాణం జరిగిందని, వాటి బిల్లులు ఇప్పటికీ అందకపోవడం కాంట్రాక్టర్లు పూర్తి స్థాయిలో ఇబ్బంది పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు చెప్పారు.
- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేసిన విధంగా 23 శాతం పీఆర్సీ జీతాల పెంపుదల చేయాలని, కొన్ని క్యాడర్ల సిబ్బందికి గ్రేడ్స్ ఫిక్సేషన్ పై ప్రభుత్వం పంపిన కమిటీ రిపోర్టు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీసభ్యులుకోరారు

## 1వ తేదీ నుంచి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి పిఠాపురం పర్యటన

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు జులై 1వ తేదీ నుంచి తన పిఠాపురం నియోజక వర్గంలో పర్యటించనున్నారు. అదే రోజు సాయంత్రం పిఠాపురంలో వారాహి సభ నిర్వహిస్తారు. తనను గెలిపించిన పిఠాపురం నియోజక వర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియచేస్తారు. మూడు రోజులపాటు పిఠాపురంతోపాటు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పలు అధికారిక కార్యక్రమాలలో పాల్గొంటారు. కాకినాడ జిల్లా అధికారులు, పిఠాపురం నియోజకవర్గ అధికారులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షిస్తారు. పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేకంగా సమావేశం కావాలని నిర్ణయించారు.

- 29వ తేదీన కొండగట్టుకు...

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈ నెల 29వ తేదీన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్తారు. స్వామివారిని దర్శించుకొని పూజాదికాలు నిర్వహిస్తారు.

BUY / SELL CAPITAL AMARAVATI LPS PLOTS
9440662699

## ప్రతిపక్ష నేత పదవిపై స్పీకర్‌కు అనూహ్య లేఖ రాసిన వైఎస్ జగన్

అమరావతి: ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడుకి మాజీ సీఎం, వైసీపీ అధినేత వైయస్ జగన్ మోహన్‌రెడ్డి సంచలన లేఖ రాశారు. మంత్రుల తర్వాత తనతో ప్రమాణస్వీకారం అసెంబ్లీ పద్దతులకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడి హోదా ఇవ్వకూడదని ముందుగానే నిర్ణయించినట్టు ఉన్నారని జగన్ అన్నారు. విపక్షంలో ఎవరికి ఎక్కువ సీట్లు ఉంటే వారికే ప్రతిపక్ష హోదా ఇవ్వాలని చట్టంలో నిర్వచించారని, ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటే 10 శాతం సీట్లు ఉండాలని చట్టంలో ఎక్కడా లేదని పేర్కొన్నారు. పార్లమెంటులో కానీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కానీ ఈ నిబంధన పాటించలేదన్నారు.

ప్రతిపక్ష హోదా ఇచ్చే విషయాన్ని పరిశీలించండి: జగన్

అధికారకూటమి, స్పీకర్ ఇప్పటికే నాపట్ల శతృత్వాన్ని ప్రదర్శిస్తున్నారని లేఖలో జగన్ పేర్కొన్నారు. చచ్చేదాకా కొట్టాలంటూ స్పీకర్ మాట్లాడిన మాటలు వీడియోల ద్వారా బయటపడ్డాయని, ఇలాంటి నేపథ్యంలో అసెంబ్లీలో గొంతు విప్పే పరిస్థితులు కనిపించడంలేదని అన్నారు. ప్రతిపక్ష హోదాతోనే ప్రజా సమస్యలను బలంగా వినిపించే అవకాశం ఉంటుందని లేఖలో పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీ హోదాతో సభా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చట్టబద్ధమైన భాగస్వామ్యం లభిస్తుందని, ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని లేఖను పరిశీలించాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడిని జగన్ అభ్యర్థించారు.

వైద్య ఆరోగ్య శాఖలో సేవల్ని మరింత మెరుగుపర్చడం

అమరావతి: వైద్య ఆరోగ్య శాఖలో సేవల్ని మరింత మెరుగుపర్చడం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలనీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు క్యాబినెట్ మీటింగ్ చెప్పారని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖల మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ముఖ్యమంత్రి ఆశయాలకనుగుణంగా మనమందరం కలిసికట్టుగా, బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు.

డయేరియా ప్రబలిన తర్వాత చేపట్టే చర్యల కంటే ముందస్తు చర్యల వల్ల ప్రాణాల్ని కాపాడినవారవుతారని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఏ విధంగా నీరు కలుషితమవుతోందన్న అంశంపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పనిచేయాలన్నారు. డయేరియాతో పాటు సీజనల్ వ్యాధులు, కీటక జనిత వ్యాధులపై ఏపీ సచివాలయం నుండి ఆయా జిల్లాల డిఎంహెచ్వోలు, డిసిహెచ్ యస్‌లు, జిజిహెచ్‌ల సూపరింటెండెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డయేరియాపై మీడియాలో పుంఖాను పుంఖాలుగా వార్తలొస్తాయని, చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా వ్యవహరించొద్దని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితిని చూసి సిగ్గుపడాలన్నారు. ఏదో మమ అనిపించుకుని పైవారికి చెప్పాశాం కదా అనే వైఖరి సరికాదన్నారు. డయారియా ప్రబలి కేసులు పెరిగాక ఆందోళన పడడం కంటే క్షేత్ర స్థాయిలో ముందే అలెర్ట్ అయి ముందస్తుగా గుర్తించగలిగితే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. మిగతా శాఖలతో సమన్వయం చేసుకుని పనిచేస్తే చాలా వరకు నివారించగలిగేవారన్నారు. డయారియా ప్రబలుతున్నా కింది స్థాయి సిబ్బంది ఏంచేస్తున్నారని మంత్రి ప్రశ్నించారు. పైఅధికారుల పర్యవేక్షణ కూడా పటిష్టంగా ఉండాలన్నారు. ఉద్యోగ ధర్మమే కాకుండా సామాజిక బాధ్యతగా వ్యవహించాలని, ప్రజల ప్రాణాలకు జవాబుదారులుగా ఉండాలని మంత్రి ఉద్ఘాటించారు. క్లోరినేషన్ సరిగా జరుగుతోందా లేదా అనే విషయం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సంబంధిత శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలన్నారు. పరిసరాల శుభ్రతే కాకుండా వ్యక్తిగత శుభ్రత విషయంలో కూడా ప్రజల్లో అవగాహన కలిగించాలన్నారు. 271 వాటర్ సోర్సెస్ లను గుర్తించిన వెంటనే ప్రజల్లో అవగాహన కలిగించి ఉంటే ఈ పరిస్థితి ఎందుకొస్తుందని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 27 ఏళ్ల యువకుడు డయేరియా వల్ల చనిపోతే ఏం సమాధానం చెప్తారన్నారు. ఉద్యోగులు ఉదాసీనంగా నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు. బద్ధకాన్ని వీడాలన్నారు. గతంలోలా ఈ ప్రభుత్వం హయాంలో వ్యవహరిస్తే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ఉండొద్దన్నారు. వైద్య ఆరోగ్య శాఖను ప్రక్షాళన చేసే దిశగా మునుముందు చర్యలుంటాయన్నారు. త్వరలో జిల్లాల్లో పర్యటించి ఆసుపత్రుల పనితీరును పరిశీలిస్తానన్నారు.

ఆసుప్రతుల్ని బలోపేతం చేసేందుకు ఏమేమి చర్యలు తీసుకోవాలో తెలుసుకుంటామని, లోటుపాట్లను సరిదిద్దుతామనీ చెప్పారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల విషయంలో కూడా అత్యంత అప్రమత్తంగా ఉండాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఆరోగ్యశ్రీ సిఇవో లక్షీషా, డిఎంఇ డాక్టర్ నరసింహం, డిహెచ్ డాక్టర్ పద్మావతి తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## అవినీతిపై విచారణ - సీఎం చంద్రబాబును కోరాం

అమరావతి: ఐదేళ్లుగా ఈ అసెంబ్లీ వైపే రాలేదని.. ఇప్పుడు అతి పెద్ద విజయంతో వచ్చామని బీజేపీ ఎంపీ సీఎం రమేష్ తెలిపారు. అసెంబ్లీ లాబీల్లో ఎంపీ సీఎం రమేష్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. గత ఐదేళ్ల కాలంలో వివిధ శాఖల్లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని సీఎం చంద్రబాబును కోరామన్నారు. మద్యం, ఇసుక మాఫియాల మీదే కాకుండా చాలా శాఖల్లో అవినీతి భారీ ఎత్తున జరిగిందన్నారు.

విద్యుత్ రంగంలో స్మార్ట్ మీటర్లు, పీపీఏల్లో భారీ కుంభకోణాలు జరిగాయన్నారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల కేటాయిపుల్లోనూ అక్రమ లావాదేవీలు చోటు చేసుకున్నాయని సీఎం రమేష్ తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖలో కూడా అవినీతి జరిగిందన్నారు. శాఖల వారీగా అవినీతి ఎక్కడెక్కడ జరిగిందో వెలికి తీయాలన్నారు. ఐదేళ్ల కాలంలో ఏపీలో జరిగిన అవినీతిపై సీబీఐ, ఈడీలకు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు.

## ప్రజలకు ప్రణామం అంటూ భువనేశ్వరి ట్వీట్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రోజు అసెంబ్లీకి వచ్చారు. రెండున్నరేళ్ల తర్వాత సభకు విచ్చేశారు.

గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు కుటుంబ సభ్యులను అవమానించడంతో శపథం చేసి వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ రోజు చంద్రబాబు నాయుడు సభకు రావడంతో ఆయన సతీమణీ భువనేశ్వరి సంతోష పడ్డారు. సోషల్ మీడియాలో ఎక్స్‌లో ట్వీట్ చేశారు. నిజం గెలిచింది.. ప్రజాస్వామ్యం నిలిచింది.. ప్రజలకు ప్రణామం అంటూ రాశారు. ఆ నాడు సభలో చంద్రబాబు శపథం చేశారని.. ఈ రోజు అదే సభలో ముఖ్యమంత్రిగా అడుగిడారని పేర్కొన్నారు.

### నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం.. ఎప్పటి నుంచి జరుపుతున్నారు..

నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం . ప్రతి ఏటా జూన్ 21న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. యోగా ప్రాముఖ్యత, ప్రయోజనాల గురించి ప్రజలకు తెలియజేసేందుకు ఈ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రపంచ స్థాయిలో యోగాపై ప్రజలకు అవగాహన కల్పించడం, దీనిని జీవనశైలిలో భాగం చేసుకునేలా ప్రజలను ప్రేరేపించడం దీని ప్రధాన లక్ష్యం.

యోగా దినోత్సవం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి అపోహలను తొలగిస్తారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా శరీరాన్ని అనేక వ్యాధుల నుంచి దూరంగా ఉంచడంతో పాటు, మీ మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపర్చుకోవచ్చు.

------------------------------

## చేసిన తప్పులను విస్మరించి ఇ వి యం లపై పడకండి – జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

గత ఐదు సంవత్సరాల కాలంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన 100కు పైగా తప్పులను విస్మరించి ఎన్నికల ఓటమిలో ఇ.వి.యం ల పాత్ర ఉందని అనుమానం వ్యక్తం చేయటం ఆశ్చర్యకరంగా ఉందని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో పేపర్ బ్యాలెట్ లను ఉపయోగిస్తున్నారని, మనదేశంలో కూడా ఇ వి యం లను వినియోగించటం ఆపి, పేపర్ బ్యాలెట్ లను వినియోగిస్తే, ప్రజాస్వామ్యం వికసిస్తుందని ఎన్నికల ఓటమి తర్వాత వైయస్.జగన్ మోహన్ రెడ్డి పేర్కొనటం విడ్డూరంగా ఉందన్నారు. సుపరిపాలన, అభివృద్ధి, ఉపాధి కల్పన లాంటి సమస్యలను పక్కనపెట్టి 2.70 లక్షల కోట్లు నగదు బదిలీ చేయడం ద్వారా ఎన్నికలలో విజయం సాధిస్తామనే నమ్మకాన్ని ఆంధ్రప్రదేశ్ ఓటర్లు వమ్ము చేసి దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీలకు గుణపాఠం నేర్పినారన్నారు.

100 కోట్లకు పైగా ఓటర్లు ఉన్న భారతదేశంలో ఈ వి యంలు పారదర్శక ఎన్నికలకు అవకాశం ఇస్తుందని, అతి తక్కువ ఖర్చుతో ఎన్నికల నిర్వహణ జరుగుతుందని, పోలింగ్ బూత్ ఆక్రమణ, రిగ్గింగులకు ఆస్కారం లేకుండా ఎన్నికల ఫలితాలు త్వరగా అందించడానికి తోడ్పడే ఇ వి యం లను తిరస్కరించాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి కోరటం సహేతుకం కాదన్నారు. గత 25 సంవత్సరాల నుండి ఓడిపోయిన రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ తప్పులను సరి చేసుకోకుండా ఇ వి యం ల ట్యాపరింగ్ వలన ఎన్నికలలో ఓడిపోయామని ఓటర్లలో నమ్మకాన్ని కలిగిస్తునాయన్నారు.

1977లో మొదటిసారిగా భారత ప్రభుత్వ సంస్థ అయిన ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇ వి యం ను రూపొందించిందని, 1989లో పార్లమెంట్1951 ప్రాతినిధ్య చట్టానికి సవరణ తేవడం ద్వారా భారతదేశ ఎన్నికలలో ఈ వి యం ల వాడకానికి మార్గం సుగమమైందన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఇ వి యం అనుసంధానంగా ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రైల్ ను (వి వి ప్యాట్) చేయటం వలన ఓటర్ కు, రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు ఇ వి యం లపై నమ్మకం, విశ్వాసం పెరిగిందన్నారు. వి వి ప్యాట్ ద్వారా ఓటరు వేసిన గుర్తు స్క్రీన్ పై ఏడు సెకండ్లు కనపడి స్లిప్ గా వివి ప్యాంట్ బాక్స్ లో భద్రంగా ఉంటుందన్నారు. 2004 నుండి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో లోక్ సభ, శాసనసభ ఎన్నికలలో వివి ప్యాట్ లలో అనుసంధానం చేసిన ఇ వి యం లతో ఎన్నికలు జరుగుతున్నాయని వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. ఇంటర్నెట్, ఎలక్ట్రిసిటీ తో సంబంధం లేకుండా కేవలం బ్యాటరీతో అమలవుతున్న ఇ వి యం లను ట్యాపరింగ్ చేయటం సాధ్యం కాదని లక్ష్మణ రెడ్డి పేర్కొన్నారు. జన చైతన్య వేదిక అధ్యక్షులుగా వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి సుప్రీంకోర్టులో ఇ వి యం లపై ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేసిన సందర్భంలో సుప్రీంకోర్టు తమ తీర్పుతో అన్ని ఇ వి యంలకు వివి ప్యాట్లను అనుసంధానం చేయమని ఆదేశాలు ఇచ్చిందని భారతీయ ఎన్నికల సంఘం ఆ ఆదేశాలను దేశవ్యాప్తంగా ఎన్నికలలో అమలు చేయడం ద్వారా, ఎన్నికలలో నమ్మకాన్ని, విశ్వాసాన్ని, పారదర్శకతను చూపిందని ఇప్పటికైనా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆత్మ పరిశీలన చేసుకుని తాము చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని కోరారు. రాజకీయ పార్టీ మనుగడ పార్టీ సభ్యత్వం, కమిటీల ఏర్పాట్లు ,నిరంతర సమీక్షలు ప్రజా–సమస్యలపై అవగాహన అవసరం అని ఇలాంటి ఏవి లేని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మనుగడ సాధ్యం కాదన్నారు.

–వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి

### ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రబాబు నాయుడు- జన చైతన్య వేదిక

ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవీ స్వీకారం చేపట్టిన వెంటనే రాష్ట్ర ప్రజలకు తోడ్పడే ఐదు పథకాల ఫైల్స్ పై సంతకాలు చేయడ0 పట్ల జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి హర్షం ప్రకటించారు. మెగా డీఎస్సీ తో దాదాపు 16,350 ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయడం, రైతులకు నష్టం కలిగించే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయడం, వృద్ధులకు పెన్షన్ ను నాలుగు వేలకు పెంచడం, అన్న క్యాంటీన్ లను పునరుద్ధరించడం, స్కిల్ సెన్సస్ ద్వారా నైపుణ్యాలను పెంపొందించడం లాంటి పథకాలు కోట్లాది ప్రజల జీవన ప్రమాణ స్థాయిని పెంపొందిస్తాయని తెలిపారు. చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించని, అవినీతిని ప్రోత్సహించిన ఐఏయస్, ఐపియస్, ఐఫ్‌ఎస్ అధికారులను, జిల్లా, మండల అధికారులపై చట్టబద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్ లో ఏ అధికారి అయినా ఇలాంటి తప్పులు చేయడానికి భయపడే విధంగా చర్యలు వుండాలన్నారు. చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులను ప్రోత్సహించాలని, గౌరవించాలని వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## బ్రతికి ఉన్న వారి పేర్లతో వున్న ప్రభుత్వ పథకాల పేర్లను మార్చండి

– జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

ఆంధ్రప్రదేశ్ లో గత ఐదు సంవత్సరాల కాలంలో జగనన్న లాంటి బ్రతికి వున్న వారి పేర్లతో వున్న పథకాల పేర్లను మార్చాలని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అవసరమైతే అమరులైన మహనీయుల పేర్లను పెట్టాలని కోరారు. నూతన మంత్రివర్గ కూర్పు అన్ని ప్రాంతాల, కులాల, మతాలకు ప్రాతినిధ్యం వహిస్తూ మంచి టీం ను నారా చంద్రబాబు నాయుడు ఎంపిక చేశారని తెలిపారు. వైకాపా పాలనలో ప్రచార పిచ్చి పరాకాష్టకు చేరిందని, అరాచక పాలన, అభివృద్ధి నిరోధక పాలన ను ఓటర్లు కసితో తిరస్కరించారన్నారు. గత ప్రభుత్వ అవినీతిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని, తద్వారా భవిష్యత్తులో రాజకీయ, అధికార అవినీతి లకు ఆస్కారం లేకుండా చేయాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఓటర్లు సంక్షేమంతో పాటు అభివృద్ధి జరగాలని, ప్రతీకార చర్యలు0డరాదని, ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెరగాలని కోరుకున్నారని వివరించారు. బూతులు మాట్లాడే నేతలను, అరాచక, అవినీతి శక్తులను ప్రజలు ఓడించారని, ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర వాటా చెల్లించి అన్ని అవసరమైన పథకాలను అమలు చేయాలన్నారు. యన్.డి.ఎ లో భాగస్వామిగా వుండటం వలన రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకోవడానికి కృషి జరగాలన్నారు. రాజధాని విషయంలో మూడు ముక్కల ఆటను ప్రజలు తిరస్కరించారని, అన్ని ప్రాంతాల సమ అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. విధ్వంసాలు, కక్ష సాధింపు చర్యలు0డవని, తప్పు చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తామని, జనసేన నేత పవన్ కళ్యాణ్, నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడాన్ని గమనించి స్థానిక నేతలు ప్రతీ కార చర్యలకు, దాడులకు ఆస్కారం ఇవ్వరాదని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

గొప్ప పోరాట యోధుని కోల్పోయాం

– జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి

తెలుగు ప్రజలు గర్వించదగ్గ మహా పోరాట యోధుని కోల్పోయామని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ఫిల్మ్ సిటీ రూపకర్త, ఈనాడు, ఈటీవీ, మార్గదర్శి, ఉషా కిరణ్, డాల్ఫిన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్, కళాంజలి, ప్రియా, మయూరి ఫిలిమ్స్ లాంటి సంస్థల వ్యవస్థాపకులుగా వేలాది మందికి ఉపాధి కల్పించిన మహనీయులు రామోజీరావు అని కొనియాడారు. ఈనెల 4వ తేదీన ఎన్నికల ఫలితాలు రాగానే రామోజీ రావు గారికి ఫోన్ చేసి అభినందనలు తెలియజేస్తే రాష్ట్ర అభివృద్ధి కోసం, ఐదు కోట్ల తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం గట్టి ప్రయత్నం చేసినానని తెలుగు ప్రజలు ఇచ్చిన తీర్పు ఆదర్శనీయమని రామోజీరావు తెలిపినారని అన్నారు. 1990లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమానికి, సంపూర్ణ మద్య నిషేధ ఉద్యమానికి ఊతమిచ్చి నారని తెలిపారు. నిరంతర కృషి, పట్టుదల, అంకితభావం, ధృఢదీక్షలకు పర్యాయపదం రామోజీ అని తెలిపారు. ఒక సామాన్య వ్యక్తి అత్యున్నత శిఖరాలకు ఎదగగలమని రుజువు చేసిన మహనీయులు రామోజీరావు అని అన్నారు. భారతదేశంలో రెండవ అత్యున్నత అవార్డు పద్మ విభూషణ్ గ్రహీత రామోజీరావు అందరికీ ఆదర్శనీయులన్నారు. జీవితంలో అనేక ఒడుదుడుకులు సంభవించినా వాటి అన్ని0టిని ఎదుర్కొన్న ధీశాలీ రామోజీరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ను ప్రపంచ పటంలో నిలిపిన ఘనత రామోజీరావు గారని పేర్కొన్నారు.

## వైసీపీ కోట్లలో మేత!?

'నేనే రాజు.. నేనే మంత్రి' అన్న చందంగా సాగిన జగన్ జమానాలో 'రండి బాబూ.. రండి' అంటూ అవినీతికి కౌంటర్లు తెరిచి మరీ అమాత్యులు రెచ్చిపోయారు.

వైసీపీ వనిత.. కోట్లలో మేత!?

బయానా ఇచ్చిన పోలీసులు లబోదిబో

పనిని బట్టి రేటు కట్టిన వైనం

ఎవరు ఎక్కువ ఇస్తే వారికే 'పని'

చార్జి మెమోల రద్దుకు కౌంటర్లు

ఎన్నికల ముందు రెచ్చిపోయి మరీ

భారీగా దండుకున్న మాజీ 'హోం'

తూర్పు ఎస్పీని ఆశ్రయించిన మరికొందరు

వెలుగు చూస్తున్న తానేటి అవినీతి లీలలు

'నేనే రాజు.. నేనే మంత్రి' అన్న చందంగా సాగిన జగన్ జమానాలో 'రండి బాబూ.. రండి' అంటూ అవినీతికి కౌంటర్లు తెరిచి మరీ అమాత్యులు రెచ్చిపోయారు. అధికారం అచ్చంగా తమకే సొంతమనే భ్రమలో వసూళ్లకు డోర్లు బార్లా తెరిచేశారు. చేతికి మట్టి అంటకుండా భర్త, తమ్ముడు, అన్న, అక్క ఇలా అయినవారిని రంగంలోకి దించి మరీ చక్కబెట్టేశారు. అందినకాడికి సొమ్ములు చుట్టబెట్టేశారు. చట్టం చూస్తోందన్న బెరుకు, భవిష్యత్తులో జనానికి జవాబు చెప్పాలన్న భయం కూడా లేకుండా బరితెగించారు. తాజా మాజీ హోం మంత్రి తానేటి వనిత సాగించిన అవినీతి లీలలు వెలుగు చూస్తున్నాయి.

రాజమహేంద్రవరం

వైసీపీ హయాంలో మహిళా మంత్రులు సైతం అవినీతి బాట పట్టారు. ఇప్పటికే మాజీ మంత్రి రోజా రూ.100 కోట్ల వరకు అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఈ కోవలోనే మాజీ హోం మంత్రి తానేటి వనిత అధికారాన్ని అడ్డుపెట్టుకొని మేసిన 'మేత' బయటకు వస్తోంది. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో తానేటి వనిత ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. జగన్ ప్రభుత్వంలో మహిళా శిశు సంక్షేమ శాఖ తర్వాత హోం మంత్రిగా రెండున్నరేళ్లు చొప్పున ఐదేళ్లు మంత్రి పదవిలో ఉన్నారు. ఈ రెండు శాఖల్లో భారీగా అవినీతి జరిగినట్టు ఇప్పుడిప్పుడే వెలుగు చూస్తోంది. ఆమె చక్కబెట్టిన సొంత శాఖ(హోం)లోని పోలీసులే... "బాబోయ్.. ఆ అవినీతి అంతా ఇంతా కాదు. చేతికి మట్టి అంటకుండా సింగిల్ విండో విధానంలో వసూళ్లను కొత్తపుంతలు తొక్కించారు" అని వాపోతున్నారు. వివిధ పనుల కోసం ఆమె నిర్ణయించిన ధరలు ఆకాశాన్నంటేవని తలుచుకుని హడలిపోతున్నారు. ఈ క్రమంలో తాము సొమ్ములు ఇచ్చినా సదరు పని జరగలేదని.. కాబట్టి వాటి నిమిత్తం తీసుకున్న సొమ్మును తిరిగి ఇవ్వాలని కోరుతున్నారు. పోలీసు శాఖలో తప్పు చేసిన వారికి చార్జి మెమోలు ఇవ్వడం సాధారణం. అయితే.. వీటివల్ల సదరు అధికారులు, సిబ్బంది ప్రమోషన్లు, ఇతర శాఖాపరమైన ప్రయోజనాల విషయంలో ఇబ్బందులు తలెత్తుతాయి. దీంతో చార్జిమెమోలను డ్రాప్ చేయించుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా పదుల సంఖ్యలో అధికారులు నాటి హోం మంత్రి తానేటి వనితను ఆశ్రయించారు. దీంతో ఆమె రేటు కట్టి.. బయానా కింద రూ.కోట్లలో వసూలు చేసినట్టు సమాచారం. అయితే.. సదరు అధికారులకు ఎలాంటి ఊరటా లభించలేదు. ఈ నేపథ్యంలో ఇప్పుడు వారు లబోదిబోమంటున్నారు.

అక్రమాలకు రెడ్ కార్పెట్!

వైసీపీ హయాంలో అక్రమాలకు ఎప్పుడూ ద్వారాలు తెరిచే ఉండేవి. ఈ క్రమంలో నాటి హోం మంత్రి వనిత కూడా 'సింగిల్ విండో' విధానాన్ని అమలు చేశారు. ఆమె తరఫు కుటుంబసభ్యులు నలుగురు కౌంటర్లు తెరిచి డబ్బులు వసూళ్లు చేసేవారనేది బహిరంగ రహస్యం. పోలీస్ శాఖలో చార్జిమెమోలు, పనిష్ మెంట్లు డ్రాప్ చేయడానికిరూ.లక్షల రేటు పెట్టారని తెలిసింది. పదోన్నతికి అడ్డుగా ఉండే సాంకేతిక అంశాలను క్లియర్ చేయడానికి మరింత రేటు చెల్లించాల్సి వచ్చేది. ఉన్నతాధికారులు ఎంతటి కఠిన చర్యలకు ఉపక్రమించినా 'హోం' వద్దకు వెళితే ఆ తప్పు డబ్బుతో 'ఒప్పు' అయిపోయేది. చిన్న మెమో, పనిషమెంట్ క్లియర్ చేయడానికి కూడా కనిష్ఠంగా రూ.లక్ష రేటు పెట్టారని పోలీసు వర్గాలే చెబుతున్నాయి. మూడు, నాలుగు ఇంక్రిమెంట్లు పోయే పరిస్థితి నుంచి కాపాడడం, సర్వీసు నుంచి తొలగింపు వంటివి రద్దు చేయడం, కావాల్సిన చోటకు పోస్టింగులు ఇప్పించడం వంటివి వనితకు భారీగా 'సంపాయించి' పెట్టాయని తెలుస్తోంది.

ఎక్కువిచ్చిన వారే మక్కువ!

తానేటి వనిత హోం మంత్రిగా ఉన్న సమయంలో ఎవరు ఎక్కువ సొమ్ములు ఇస్తే వారికే 'పని' జరిగేదని టాక్. తూర్పుగోదావరి జిల్లాలో ఓ సీఐ పోస్టింగ్ కోసం రూ.10 లక్షలకు బేరం కుదుర్చుకున్నారు. మరో సీఐ అంతకంటే ఎక్కువ ఇవ్వడంతో ఆయనకు ఆ సీటు దక్కింది. మాజీ హోం మంత్రితో పని నిమిత్తం బేరం కుదిరిన తర్వాత కొంత మొత్తం బయానా కింద చెల్లించే విధానం అమలు చేశారు. మిగతా సొమ్ము నోట్ ఫైల్ సంతకానికి ముందు ఇచ్చేయాలి. ఆ డబ్బులు అందకపోతే నోట్ ఫైల్‌పై 'నో' అని రాసేస్తారు. శాఖలో అంతర్గతంగా జరిగే వ్యవహారం కాబట్టి బయటకి పొక్కేది కాదు. అయితే, ఇటీవల జరిగిన ఎన్నికలకు ముందు వసూళ్ల వేగం పెంచారు. మళ్లీ తామే అధికారంలోకి వస్తామని, తానే హోంమంత్రి అవుతానంటూ మిగతా సొమ్ములు కూడా ఇచ్చేస్తే 'పని' పూర్తవుతుందని ఒత్తిడి తీసుకురావడంతో ఆయా అధికారులు సొమ్ములు ముట్టజెప్పారు. ఇలా గుంటూరు జిల్లాకు చెందిన ఓ సీఐ రూ.10 లక్షలు, మరో సీఐ రూ.13 లక్షలు, మెమో డ్రాప్ చేయడానికి హెచ్‌సీ నుంచి రూ.లక్ష, ఉమ్మడి తూర్పుగోదావరిలోని ఓ సీఐ రూ.30 లక్షలు.. ఇలా చాలా మంది అధికారులు తమ పనుల నిమిత్తం సొమ్ములు చెల్లించారని డిపార్ట్‌మెంట్‌లో బాహాటంగానే వినిపిస్తోంది.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత.. తమ డబ్బులు వెనక్కి ఇవ్వాలని వనితకు సొమ్ములు ముట్టజెప్పిన బాధితులు నిలదీయడం ప్రారంభించారు. అయితే.. సొమ్ములు వసూలు చేసిన మాజీ మంత్రి వనిత కుటుంబానికి చెందిన 'ఆ నలుగురు' ముఖం చాటేస్తున్నారని బాధిత పోలీసులు చెబుతున్నారు. వనిత తమ్ముడు జొన్నకూటి కుమార్ ఫోన్ స్విచాఫ్ చేశారని, నిలదీస్తున్న వారికి రూ.10 వేలు, రూ.20 వేలు ఇస్తున్నారని తెలిపారు.

BUY / SELL
RAJADHANI
AMARAVATI
LPS PLOTS
9440662699

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
# 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

## -సీనియర్ పాత్రికేయులు బి.మురళీధర్ రెడ్డి మృతికి సీఎం చంద్రబాబు సంతాపం

అమరావతి :- సీనియర్ పాత్రికేయులు బి.మురళీధర్ రెడ్డి మృతికి సీఎం నారా చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. ది హిందూ పత్రికతో పాటు పలు పత్రికల్లో ఆయన ఎంతో సమర్ధవంతంగా పనిచేశారని సీఎం చంద్రబాబు అన్నారు. ఢిల్లీతో పాటు శ్రీలంక, పాకిస్థాన్ లో కూడా కరస్పాండెంట్ గా పని చేసిన మురళీధర్ రెడ్డి రిపోర్టింగ్ లో తనదైన ముద్ర వేశారని అన్నారు. మురళీధర్ రెడ్డితో తనకున్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి విచారకరమని సీఎం అన్నారు. వారి కుటుంబ సభ్యులకు సీఎం తన ప్రగాఢ సానుభూతినితెలిపారు.

## ఉప ముఖ్యమంత్రివర్యుల దృష్టికి అసెంబ్లీ హౌస్ కీపింగ్ సిబ్బంది సమస్యలు

**రాజధాని వార్తలు, అమరావతి:** రాష్ట్ర శాసన సభలో పని చేసే హౌస్ కీపింగ్ సిబ్బందిగా ఉన్న 154 మంది మహిళలు తమ సమస్యలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకు వెళ్లారు. గత ఎనిమిదేళ్లుగా ఇక్కడే పని చేస్తున్నామని, తాము అమరావతి ప్రాంత రైతు కూలీలమని తెలిపారు. శాసనసభ రెండో రోజు స్పీకర్ ఎన్నిక సందర్భంగా సభకు ఉదయమే విచ్చేసిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు అసెంబ్లీ ప్రాంగణమంతా కలియ తిరిగి పరిశీలించారు. అక్కడున్న సిబ్బందితో, సెక్యూరిటీతో సరదాగా మాట్లాడుతూ వారితో మమేకమయ్యారు. సిబ్బందికి ఫోటోలు ఇచ్చి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ శాసనసభను పరిశీలించారు.

ఈ సందర్భంగా శాసనసభ హౌస్ కీపింగ్ సిబ్బంది శ్రీ పవన్ కళ్యాణ్ గారికి తమ సమస్యలను చెప్పుకొన్నారు. ఈ సందర్భంగా హౌస్ కీపింగ్ సిబ్బంది మొత్తం అన్ని విభాగాల్లో



కలిపి 154 మంది వరకు శాసనసభలో పనిచేస్తున్నామని, రాజధాని ప్రాంత రైతు కూలీలమని ఇక్కడ పనిచేస్తున్నారని చెప్పారు. 8 సంవత్సరాల కిందట రూ.6 వేలకు ఉద్యోగంలో చేరామని ఇప్పుడు రూ.10 వేలు ఇస్తున్నారన్నారు. అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ పరిధిలో ఉన్నామని తెలిపారు. అమరావతి రైతు కూలీలుగా ఉన్నందున నెలకు రూ.2500 భత్యం వచ్చేదని.. తరవాతి రోజుల్లో కీపింగ్ ఉద్యోగం ఉందని చెప్పి ఆ భత్యం నిలిపివేశారన్నారు.

తమ సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగ భద్రతను కల్పిస్తూ.. పురపాలక ఉద్యోగులుగా గుర్తించాలని వేడుకున్నారు. హౌస్ కీపింగ్ ఉద్యోగుల సమస్యను ఆసాంతం విన్న ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి గారి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి, తగు విధంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ను అమరావతీ లో...

**ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పిన సినీ నటుడు నందమూరి బాలకృష్ణ...**

హిందూపురం ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పారు...

ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధికి చికిత్స అందించే ప్రముఖ బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ను అమరావతీ లో ఏర్పాటు చేస్తామని చెప్పిన బాలకృష్ణ....ఆస్పత్రి నిర్మాణానికి గతంలోనే సిఎం చంద్రబాబు స్థలం కేటాయించారని తెలిపారు...
ఏపీలో త్వరలోనే ఆసుపత్రిని నిర్మిస్తామని తెలిపారు..

rajadhanivartalu.com

9440662699









Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2019/77985, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan